క్లుప్తంగా

ఎమ్మెల్యే అన్నాకు మునగపాడు గ్రామస్తుల మద్దతు



ఎమ్మెల్యే అన్నాతో మునగపాడు గ్రామస్తులు

మార్కాపురం: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు కొనకన మిట్ల మండలం మునగపాడు గ్రామస్తులు మద్దతు తెలిపారు. మార్కాపురం ఏఎంసీ డైరెక్టర్ పీఎల్‌పి యాదవ్ ఆధ్వర్యంలో శని వారం మునగపాడు నుంచి మాజీ సర్పంచ్ బత్తుల రవి ఆధ్వర్యంలో మార్కాపురం వచ్చి అన్నా రాంబాబుకు మద్దతు తెలిపారు. వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపునకు కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యేను కలిసి సన్మానం చేసిన వారిలో బత్తుల బ్రహ్మయ్య, పిచ్చయ్య, శ్రీను, రమేష్, చౌదయ్య, కోటేష్, గాంధీ, నగేష్, మోషయ్య, చిన్నమాలకొండయ్య, గోపి, శివ, నాగరాజుకుంటకు చెందిన రోశయ్య, పి.నారాయణ ఉన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో విజయలక్ష్మి, పక్కన ఎంపీపీ

రాచర్ల: తాగునీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి పరిష్కారించాలని ఎంపీడీవో వి.వి జయలక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ షేక్ ఖాశింబీ అధ్యక్షతన శని వారం నిర్వహించారు. ఎలక్షన్ కోడ్ ఉండటంతో మండల సర్వసభ్య సమావేశంలో ప్రధానంగా ఆర్‌డబ్ల్యుఎస్, విద్యుత్, పశు సంవర్థకశాఖ అధికారులు మాత్రమే మాట్లాడారు. చినగానిపల్లె, అంకిరెడ్డిపల్లె, జేపీ చెరువు, రాచర్ల, అనుములపల్లె, చోళ్లవీడు గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడిందని కార్యదర్శులు అర్‌డబ్ల్యుఎస్ అధికారి చిన్న అబ్బాయి దృష్టికి తీసుకెళ్లారు. జేపీ చెరువు, రాచర్ల, అంకిరెడ్డిపల్లె గ్రామాల్లో తాగునీటి సమస్య ఉన్నట్లు తన దృష్టి వచ్చిందని, మిగిలిన గ్రామాల్లో పర్యటించి తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటానని ఏఈ స్పష్టం చేశారు. జేపీ చెరువులో తాగునీటి సమస్య పరిష్కరం కాకుంటే వాటర్‌ట్యాంకుల ద్వారా తాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వైస్ ఎంపీపీ చిట్టెం ఎలీశమ్మ, వ్యవసాయాధికారి షేక్ మహ్మద్ రఫీక్, ఎంఈవో గిరిధర్‌శర్మ, సూపరింటెండెంట్ సూర వెంకటరామిరెడ్డి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

35 మంది వలంటీర్ల రాజీనామా



కమిషనర్‌కు రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

మార్కాపురం టౌన్: మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డుల్లో పనిచేస్తున్న 35 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను కమిషనర్ కిరణ్‌కు శనివారం కార్యాలయంలో అందజేశారు. 12వ వార్డు సచివాలయం వద్దే బజారు పరిధిలో పనిచేస్తున్న 20 మంది, 10వ సచివాలయం, 16వ, 17వ సచివాలయం వార్డుల్లో పనిచేస్తున్న 15 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా పత్రాలను కమిషనర్‌కు అందజేశారు. మే 13న జరిగే సాధారణ ఎన్నికల్లో రెండో సారి సీఎంగా జగనన్నను గెలిపించడమే తమ ధ్యేయంగా పెట్టుకున్నామని వలంటీర్లు పేర్కొన్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని బొద్దికూరపాడు సచివాలయంలో వలంటీర్‌గా పని చేస్తున్న కె.రాజారెడ్డి శనివారం రాజీనామా చేశారు. దర్శి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి కోసం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

పొదిలి రూరల్: పొదిలి నగర పంచాయతీలో 13 మంది వలంటీర్లు తమ పదవులకు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని శనివారం ఎంపీడీఓ గౌసియా బేగానికి అందించారు. ఇప్పటి వరకు మొత్తం 40 మంది వలంటీర్లు రాజీనామా చేశారు.

కొనకనమిట్ల: మండలంలోని పలు గ్రామాలకు చెందిన వలంటీర్లు ఇప్పటి వరకు 23 మంది రాజీనామా చేసినట్లు ఎంపీడీఓ సుగుణమ్మ తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎంగా చేసుకునేందుకు తామంతా కష్టపడి పనిచేస్తామని ఈ సందర్భంగా రాజీనామా చేసిన వలంటీర్లు స్పష్టం చేశారు.

దర్శి: నగర పంచాయతీ పరిధిలోని సచివాలయం–2 మూడు,నాలుగు వార్డులకు సంబంధించి 15 మంది, మూడో సచివాలయం పరిధిలో 20 మంది వలంటీర్లు శనివారం తమ పదవులకు రాజీనామా చేశారు. మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, సచివాలయం కన్వీనరు కిక్కురు రమణారెడ్డి, మల్లికార్జునరెడ్డిల ఆధ్వర్యంలో వలంటీర్లు రాజీనామాలు చేశారు. దర్శి ఎమ్మెల్యేగా డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిని గెలిపించేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రకటించారు. తమ రాజీనామా పత్రాలపై జేసీఎస్ కన్వీనర్ ఎదురు కోటిరెడ్డి సమక్షంలో వలంటీర్లు సంతకాలు చేశారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాలి

- ఆయనతోనే రాష్ట్ర ప్రగతి
- త్రిపురాంతకం మండలం విశ్వనాథపురంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ప్రచారం
- ప్రజల బ్రహ్మరథం



విశ్వనాథపురంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ వై.పాలెం అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్

త్రిపురాంతకం: ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన ముఖ్యమంత్రి జగనన్నను తిరిగి సీఎంను చేసుకోవాలని వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. త్రిపురాంతకం మండలం విశ్వనాథపురంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించగా, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా పూలు చల్లుతూ బాణసంచా కాలుస్తూ స్వాగత ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున పాల్గొన్న యువత, మహిళలు జగనన్నకు తిరిగి తమ మద్దతు అంటూ స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండటంతో పాటు జగనన్నను ముఖ్యమంత్రిని చేస్తామని పార్టీ శ్రేణులు హామీ ఇచ్చారు. ప్రస్తుతం అందుకుంటున్న అన్ని పథకాలను అందించడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ ప్రగతి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రంగా శ్రమిస్తున్నారని తాటిపర్తి చంద్రశేఖర్ ప్రజలకు తెలిపారు. ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేగా తనను, ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తున్నానని, సమస్యలు ఉంటే తన దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం ఈ విధంగా ప్రజల వద్దకు వచ్చి పనిచేయలేదన్నారు. ప్రజలకు తమ ఇంటి వద్దే పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. వృద్ధులు ఆప్యాయంగా వచ్చి అడుగడుగునా పలకరించారు. ప్రజలకు నమస్కరిస్తూ అడుగడుగునా అభివాదం చేస్తూ చంద్రశేఖర్ ముందుకుసాగారు. ఎస్సీకాలనీతో పాటు గ్రామంలో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి చంద్రశేఖరతో పాటు పార్టీ నాయకులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, సచివాలయ కన్వీనర్ యల్లారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు దగ్గుల గోపాల్‌రెడ్డి, వెంగళరెడ్డి, గ్రామసర్పంచ్ ఎస్.రంగబాబు, వెంకట తిరుమలయ్య, ఎంపీటీసీ ముసలయ్య, ట్రస్ట్ బోర్డు మాజీ అధ్యక్షుడు మల్లికార్జున్, సర్పంచ్‌లు వెంకట తిరుమలయ్య, వెంకటేశ్వర్లు, అరుణాభాయి, ఎంపీటీసీలు సుబ్బారావు, వైఎస్సార్ సీపీ నాయకులు రంగయ్య, గాలెయ్య, నాసర్, గురవయ్య, సుబ్రహ్మణ్యం, డి.కోట సుబ్బారెడ్డి, భాస్కరరెడ్డి, శుక్రునాయక్, శ్రీనివాసరెడ్డి, శంభిరెడ్డి, బి.సుబ్బారావు, కన్నా, శ్రీను, గురవారెడ్డి, బాలకోటిరెడ్డి, బాలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి వలసల జోరు



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో మార్కాపురం అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా



వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

దొనకొండ: స్థానిక బ్రహ్మరావుపేటకు చెందిన పది టీడీపీ కుటుంబాలు శనివారం వైఎస్సార్ సీపీలో చేరాయి. సన్నెబోయిన నాగార్జున, సన్నెబోయిన బాలమురళి, మోహన్‌రావు, పల్లెబోయిన ఉమామహేశ్వరరావు, బత్తుల నాని, బాలరాజు, నాగాంజలి, శంకర్‌లకు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

మార్కాపురం: మండలంలోని రాయవరం గ్రామానికి చెందిన అంజమ్మ, వెంకటాద్రి ఆధ్వర్యంలో పలువురు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. శనివారం ఉదయం ఎమ్మెల్యే అన్నా రాంబాబు నివాసానికి వచ్చి పార్టీలో చేరి మద్దతు ప్రకటించినట్లు ఆ పార్టీ నేత లయోల చెంచిరెడ్డి తెలిపారు. తాము వచ్చే నెల్లో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపునకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఉత్సాహంగా వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం



ఓ యువతిని ఓటు అభ్యర్థిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

దొనకొండ: వైఎస్సార్ సీపీ నాయకుల ఎన్నికల ప్రచారం మండలంలో ఉత్సాహంగా సాగుతోంది. పార్టీ మండల మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మాజీ సర్పంచ్ కర్నాటి ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటా ప్రచారంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి సతీమణి నందిని పాల్గొన్నారు. తొలుత వారికి మహిళలు పూలతో స్వాగతం పలికారు. స్థానిక సాయిబాబా ఆలయంలో పూజలు చేశారు. బ్రహ్మరావు పేట, సాయిబాబా గుడినగర్, ముస్లిం బజార్, వీవీపురం, అరబస్తాన్, శివాజీనగర్, బేతేలుపురం, స్థానిక బస్టాండ్ సెంటర్, ఓబ్బాపురం, గుట్టమీదపల్లి వీధుల్లో తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుంటు జాకోబు, జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య, సర్పంచ్‌లు యద్దనపూడి జాన్‌ప్రకాష్, గొంగటి మహేష్‌రెడ్డి, రాచగొర్ల బోడయ్య, ఐలూరి శ్రీనివాసరెడ్డి, భీమిలి వెంకటేశ్వర్లు, నూనె వెంకటరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ గఫార్, ఉప సర్పంచ్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీటీసీలు గుంటు అమ్మాజీ అజయ్, తాల్లూరి లక్ష్మీ నగేష్, కసిబిసి నాగరాజు, సయ్యద్ సైరాబాను, తమ్మనేని స్వాతిరెడ్డి, పత్తికొండ వెంకట సుబ్బయ్య, ముజాయిద్, ఇమ్రాన్‌ఖాన్, బత్తుల వెంకట సుబ్బయ్య, మోడి బాలయ్య, మంచికంటి రామిరెడ్డి, సయ్యద్ అయూబ్, జొన్నకూటి సుబ్బారెడ్డి, చీర్ల వెంకటేశ్వర్లు, పిక్కిలి అంకయ్య, డోలా చంద్రా, గుడిపాటి నాసరయ్య, చీరాల ఇశ్రాయేలు, గొంగటి పోలిరెడ్డి, తమ్మనేని సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

అర్ధవీడు మండలంలో ఎన్నికల ప్రచారం



ముమ్మరంగా ప్రచారం చేస్తున్న కల్పనారెడ్డి

అర్ధవీడు (బేస్తవారిపేట): మండలంలోని పాపినేనిపల్లె ఎస్సీ కాలనీ, అంకభూపాలం గ్రామాల్లో వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పనారెడ్డి, సోదరిలు పద్మారెడ్డి, అరుణారెడ్డిలు శనివారం ఇంటింటా ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా కేపీ నాగార్జునరెడ్డి, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ ఎం.వెంకట్రావ్, జెడ్పీటీసీ చెన్ను విజయ, సర్పంచ్‌లు గోపాలు, నాగమల్లేశ్వరి, నాయకులు ఏరువ కృష్ణారెడ్డి, నారు అశోక్‌రెడ్డి, రమేష్, రమణ, రాముడు, శ్రీను, కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇద్దరు నామినేషన్ దాఖలు

గిద్దలూరు రూరల్: గిద్దలూరు అసెంబ్లీ స్థానానికి శనివారం ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. మండలంలోని పొదలకుంటపల్లెకు చెందిన బాలసాని మాల్యాద్రిరెడ్డి, ఎగ్గన్నపల్లెకు చెందిన కొప్పుల నరసింహులు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి డి.నాగజ్యోతికి అందజేశారు.

దర్శిలో కూడా..

దర్శి: అసెంబ్లీకి పోటీ చేస్తున్న ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్లను శనివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావుకు దాఖలు చేశారు. టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి తరపున వీరపనేని రంగా రెండో సెట్ దాఖలు చేశారు. బీఎస్పీ అభ్యర్థి ఇత్తడి శివప్రసాద్ తన రెండు సెట్లను సమర్పించారు.


వైభవంగా శాంతి కళ్యాణం



లక్ష్మీ చెన్నకేశవస్వామి తాళిబొట్లు చూపుతున్న అర్చకులు

మార్కాపురం టౌన్: పట్టణంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి శాంతి కళ్యాణం అర్చకులు శనివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి మూలవిరాట్‌కు అర్చకుల ఆధ్వర్యంలోఅభిషేకాలు, విష్ణు సహస్రనామ పారాయణం, అర్చన, అష్టోత్తర పూజలు చేశారు. రాజ్యలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉదయం 11 గంటలకు ఆలయ మధ్య రంగ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ప్రత్యేక పూల అలకరణలో ఉభయదేవేరులతో చెన్నకేశవ స్వామి వారి ఉత్సవ విగ్రహలను ప్రతిష్టించారు. వేద మంత్రాల మధ్య చెన్నకేశవ స్వామివారి కళ్యాణం వైభవంగా జరిపించారు. ఆలయ ఈవో జి.శ్రీనివాసరెడ్డి, చైర్మన్‌పి.కెశవరావు,ధర్మకర్తలు పాల్గొన్నారు.

జగనన్నతో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు



పొదిలిలో ప్రచారం చేస్తున్న అనూషా

పొదిలి రూరల్: ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాలంటే జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని మార్కాపురం అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు కోడలు అన్నా అనూష అన్నారు. పొదిలి విశ్వనాథపురంలో శనివారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మార్కాపురం అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా వెంకట రాంబాబు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పట్టణ కన్వీనర్ ఎస్‌కే నూర్జహాన్‌బేగం, దోర్నాల వరలక్ష్మమ్మ, మెట్టు రమణమ్మ, గౌసియా బేగం ఉన్నారు.

దొనకొండకు నీటి సమస్య పరిష్కరిస్తాం



మాట్లాడుతున్న బూచేపల్లి నందిని

దొనకొండ: దొనకొండకు నీటి సమస్యను పరిష్కరిస్తామని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి సతీమణి నందిని ప్రజలకు హామీ ఇచ్చారు. శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఆమె ప్రచార రథంపై మాట్లాడుతూ తమ కుటుంబం ఇచ్చిన మాట తప్పదని, శివన్న ఎమ్మెల్యే, జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత దొనకొండ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు. తాను ముండ్లమూరు మండల ఆడ బిడ్డనని, అండగా ఉంటానని మహిళలకు భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. జిల్లా యూత్ అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య, మాజీ జెడ్పీటీసీ గుంటు జాకోబు, పాతకోట కోటిరెడ్డి, కాలూరి రమణయ్య, గుంటు అజయ్, ముడమంచు కృష్ణమూర్తి, జొన్నకూటి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి ప్రచారానికి హాజరైన ప్రజలు

రాజన్నకు మించిన పాలన అందిస్తున్న జగనన్న

- డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి



వికలాంగుడి సమస్యలు తెలుసుకుంటున్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

దర్శి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డి పాలన ఒక సువర్ణ అధ్యాయం అయితే.. అంతకు మించిన పాలనను అందిస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రికి మించిన తనయుడిగా చరిత్రలో నిలిచిపోయారని వైఎస్సార్ సీపీ దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని పాతకమూరు, చెర్వుకొమ్ముపాలెం, పాపిరెడ్డి పాలెం గ్రామాల్లో మన ఊరుకు మన శివన్న కార్యక్రమం శనివారం రాత్రి రెట్టింపు ఉత్సాహంతో కొనసాగింది. హాజరైన బూచేపల్లి కుటుంబానికి ఘన స్వాగతం పలికారు. వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి, ఆయన సతీమణి నందినీలు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి 99 శాతం హామీలు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అయితే.. 600పైగా హామీలు ఇచ్చి ఒక్క హామీని కూడా అమలు చేయకుండా మేనిఫెస్టోని ఆన్‌లైన్‌లో లేకుండా మాయం చేసిన దుర్మార్గుడు చంద్రబాబు అని చెప్పారు. నాడు పిల్ల నిచ్చిన మామ చంద్రబాబుకు వెన్నుపోటు పొడిచి పార్టీ లాక్కొని రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారన్నారు. మళ్లీ ఎన్నికలు వచ్చే సరికి దొంగ హామీలు ఇచ్చి ప్రజలకు వెన్నుపోటు పొడిచేందుకు కట్టకట్టుకుని పొత్తులు పెట్టుకుని తెలంగాణ నుంచి మన రాష్ట్రానికి వస్తున్నారని మండిపడ్డారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ నాడు– నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చారని, పేదల పిల్లలు కూడా ఇంగ్లిష్ మీడియం చదువులు అందించాలని విద్యా వ్యవస్థలో నూతన సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. 20 ఏళ్లగా బూచేపల్లి కుటుంబం దర్శి నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని ఎవరికి ఏ సాయం కావాలన్నా అందిస్తూ అండగా ఉంటున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన కుమారుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వెంకాయమ్మ విజ్ఞప్తి చేశారు. ముండ్లమూరు జేసీఎస్ కన్వీనర్ మేడికొండ జయంతి, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ షకీల అమీన్‌బాషా, చెరువుకొమ్ముపాలెం సర్పంచ్ బొట్ల వెంకయ్య, పాతకమూరు మాజీ సర్పంచ్ షేక్ జైనుల్, పాపిరెడ్డి పాలెం మాజీ సర్పంచ్ వెన్నపూస నాగిరెడ్డి, మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాశం జయసింహారావు, ముచ్చుమారి రమణారెడ్డి, వైఎస్సార్ సీపీ యూత్ ప్రధాన కార్యదర్శి పాకనాటి మహానంద, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నిర్మల మధుసూదన్‌రెడ్డి, షేక్ చందానిబాషా, యాగంటి శ్రీను, వెంకటేశ్వరరావు, తేలుకుట్ల గోవిందు, బుల్లి శ్రీను, కర్ణ భాస్కర్‌రెడ్డి, మారం అంజిరెడ్డి, వీరాయపాలెం మాజీ ఎంపీటీసీ ముప్పరాజు శ్రీను, కొర్నెపాటి సుబ్బయ్య, కోటి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, వెన్నపూస బాపిరెడ్డి, గంగిరెడ్డి బ్రహ్మరెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, రమణారెడ్డి,ఓబుల్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జగనన్న నమ్మకాన్ని నిలబెట్టే ఎన్నికలు



తాటిపర్తి చంద్రశేఖర్‌కు బీఫాం అందజేస్తున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి

- వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి
- యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌కు బీఫాం అందజేత

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నమ్మకాన్ని నిలబెట్టడానికి జరుగుతున్నవే ప్రస్తుత ఎన్నికలని, వై నాట్ 175 అన్న జగనన్న నమ్మకాన్ని మనందరం కలిసి నిజం చేయాలని వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. జగనన్నను సీఎం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌కు శనివారం అధికారికంగా చెవిరెడ్డి చేతుల మీదుగా బీఫాం అందజేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ గెలుపు కోసం కష్టపడాలని కోరారు. తాటిపర్తి చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వాలని అందరినీ చేతులు జోడించి అడుగుతున్నానని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అబ్జర్వర్ వెన్నా హనుమారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, త్రిపురాంతకం ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, ముస్లిం మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్, మాజీ ఎంపీపీలు అమిరెడ్డి రామిరెడ్డి, ఆళ్ల ఆంజనేయరెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, జెడ్పీటీసీలు విజయభాస్కర్, చలమారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, ఎస్.పోలిరెడ్డి, పి.కృష్ణారెడ్డి, జి.రమణారెడ్డి, త్రిపురాంతకేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ ఐ.వి.సుబ్బారావు, ఆర్యవైశ్య సంఘ నాయకులు సూరె రమేష్, ప్రసాద్, గురుప్రసాద్, కాశీవిశ్వనాథ్, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, పల్లె సరళకుమారి, యల్లేష్ యాదవ్, కె.సుందరరావు, జి.కనకారావు, ఏఎంసీ డైరెక్టర్లు కందల సత్యనారాయణ చౌదరి, జయరావ్ పాల్గొన్నారు.

నేటి నుంచి చెన్నకేశవుని బ్రహ్మోత్సవాలు



శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ వ్యూ

మార్కాపురం టౌన్: దక్షిణ భారతదేశంలో ప్రత్యేకతను సంతరించుకున్న వైష్ణవ క్షేత్రాల్లో మార్కాపురం శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ఒకటిగా పేర్కొనవచ్చు. చైత్రశుద్ధ పౌర్ణమి రోజున స్వామి వారి ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై 14 రోజుల పాటు వైభవంగా జరుగుతాయి. కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా భక్తులకు కొంగు బంగారమైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం దక్షిణ భారతదేశంలో కీర్తిప్రతిష్ఠలు సంపాదించి జిల్లాకే కీర్తి గోపురంగా నిలిచింది.

ఉత్సవాలు ఇలా...

ఈ నెల 21 నుంచి మే 9వ తేదీ వరకు శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ నెల 21న అంకురార్పణ, 22వ తేదీ సోమవారం సూర్యవాహనం, (తెల్లవారితే మంగళవారం) స్వామి వారి కల్యాణం, 23న చంద్రవాహనం, 24న సింహ, 25న శేష, 26న వ్యాళి, 27న పొన్న, 28న హనుమంత, 29న గరుడ, 30న గజ వాహనం, 01న సాయంత్రం 4.30 గంటలకు రథోత్సవం జరుగుతుంది. 02న అశ్వవాహనం, 03న హంస వాహనంపై స్వామి వారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. అలాగే స్వామివారికి వసంతోత్సవం, ఊంజల్ సేవ, 09న 16 రోజుల పండగ నిర్వహించనున్నారు. చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో 8 కోట్ల రూపాయలతో నాలుగు ప్రకార రాజగోపురాలు నిర్మించారు. అత్యంత వైభవంగా శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేశామని ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. చెన్నకేశవ స్వామి వారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నామని ఆలయ చైర్మన్ పి.కేశవరావు తెలిపారు.